క్లుప్తంగా

ఫ్యాక్టరీని మూసే వరకు ఉద్యమం ఆగదు

భిక్కనూరు: ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీని మూసివేసే వరకు ఉద్యమిస్తామని కాచాపూర్ వీడీసీ అధ్యక్షుడు మర్రి మైపాల్, ఉపాధ్యక్షుడు అనిల్ అన్నారు. సోమవారం వారు గ్రామంలో నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఏడవ రోజు దీక్షలో కూర్చున్న ఊడేం సంఘం ప్రతినిధులు 22 మందికి వారు సంఘీబా వం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి ఒక్కరూ తమ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే స్పందించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

స్పీకర్‌ను కలిసిన వైద్యులు

బాన్సువాడ: బాన్సువాడలో సోమవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది కలిశారు. బాన్సువాడ ఆస్పత్రి ఎయిడ్స్ కంట్రోల్ విభాగానికి 5 స్టార్ అక్రిడిటేషన్ రావడంతో ఆస్పత్రి సిబ్బందిని స్పీకర్ అభినందించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్, వైద్యులు కాశయ్య, పద్మజ ఉన్నారు.

ఆలయ శిఖరం అందజేత

బీబీపేట: మాందాపూర్‌లో అభయాంజనేయ స్వామి ఆలయానికి బీజేపీ కామారెడ్డి నియోజక వర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆలయ శిఖరాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం బీజేపీ నాయకులు అందజేశారు. గతంలో కూడా ఆలయం చుట్టూ సుమారు రూ. 5 లక్షల మొరం పనులు రమణారెడ్డి చేయించారని వారు తెలిపారు.

హమాలీలకు దుస్తుల పంపిణీ

కామారెడ్డి రూరల్: కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మేడే సందర్భంగా యార్డు లో పనిచేయుచున్న హమాలీ, దడువాయి, చాట వారికి రెండు జతలు దుస్తులను ఏఎంసీ చైర్మన్ పిప్పిరి వెంకటి, వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్యల ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. పాలకవర్గ సభ్యులు వెలమ మల్లారెడ్డి, బండారి నర్సారెడ్డి, షేక్ అజీజ్, బొంబోతుల రాజా గౌడ్ పాల్గొన్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి హమాలీలకు సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ దుస్తులను పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు హన్మండ్లు మేస్త్రీ, సంతోష్ మేస్త్రీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

పెద్దకొడప్‌గల్(జుక్కల్): పోచారంలో సోమవారం పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, పోచారం తండా సర్పంచ్ మదన్ పాల్గొన్నారు.

వీవోఏల జీతాలు పెంచాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్): తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏలు సీఎం కేసీఆర్‌కు పోస్ట్ ఆఫీస్ ద్వారా వినతి పత్రం పంపించారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డ్, ఉద్యోగ భద్రత కల్పించి 10 లక్షల సాధారణ ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. జీతాలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. వీవోఏలు ఉమాకాంత్, పద్మ, నిర్మల ఉన్నారు.

ప్రతి గింజా కొనుగోలు చేస్తాం



మాచారెడ్డి : అకాల వర్షాలతో తడిసిపోయిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం భవానీపేట, ఎల్లంపేట, సోమారంపేట, రత్నగిరిపల్లి గ్రామాల్లో ఆర్డీవో పర్యటించి దెబ్బతిన్న పంటలు, తడిసిపోయిన వడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకొస్తేనే కొనుగోలు చేస్తామన్నారు. వర్షాలతో తాము పడుతున్న ఇబ్బందులను రైతులు ఏకరువుపెట్టారు. తహసీల్దార్ సునీత, ఆర్ఐ మాలిక్ ఉన్నారు.

ఘనంగా మే డే వేడుకలు



జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్యాలయం ఎదుట..



పిట్లంలో జెండా ఎగురవేస్తున్న బీడీ కార్మికులు



రాజంపేట మండల కేంద్రంలో..



తాడ్వాయిలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్మికులు



జిల్లా కేంద్రంలో.. హమాలీలు

జిల్లాలో మే డే వేడుకలను ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, బీఎల్‌టీయూ, ఏఐటీయూసీ, మెడికల్ ఎంప్లాయాస్, విద్యుత్ కార్మిక సంఘం, హమాలీ, మున్సిపల్, ఆర్టీసీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడారు. కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని, కార్మికుల కోసం మరిన్ని పథకాలను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. – సాక్షి నెట్‌వర్క్



కామారెడ్డి ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట మేడే వేడుకల్లో ఆర్టీసీ కార్మికులు



జిల్లా కేంద్రంలో బీఎల్‌టీయూ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



బీబీపేటలో..



ఎల్లారెడ్డిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



బాన్సువాడలో సీపీఐ కార్యాలయం వద్ద..



బీబీపేటలో



జంగంపల్లిలో.. సీపీఎం నేతలు



ఎల్లారెడ్డిలో హమాలీలకు యూనిఫాంలను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సర్వ శిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్‌లో 12ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, సీఎం కేసీఆర్ తెలంగాణలో 5,544 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రమే రెగ్యులర్ చేస్తామని ప్రకటించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా శాఖలో కీలకంగా పని చేస్తున్న 21,000 మంది ఉద్యోగులు తెలంగాణ వస్తే బతుకులు బాగుపడుతాయని అనుకున్నారని, ప్రభుత్వం కేవలం కొంత మందినే రెగ్యులర్ ఉద్యోగులుగా చేస్తామనడంతో మిగతా కాంట్రాక్టు ఉద్యోగులు మనస్థాపానికి గురవుతున్నారన్నారు. అలాగే ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్‌లో రూ.40 వేలు జీతం తీసుకుంటే తెలంగాణలో మాత్రం రూ.20 వేలే తీసుకుంటున్నారని గుర్తు చేశారు. తమను కూడా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. లేదంటే తాము ఆందోళన బాట పట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ రథోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హన్మంత్ సింధేను సోమవారం గ్రామస్తులు ఆహ్వానించారు. ప్రతి ఏడాదికి ఒకసారి ఊరంతా కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించే రథోత్సవ వేడుకల కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరడంతో ఎమ్మెల్యే వెంటనే ఒప్పుకున్నారని ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాకాల విజయ్ తెలిపారు. సర్పంచ్ సురేష్, తదితరులున్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు



పెద్దకొడప్‌గల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే

పెద్దకొడప్‌గల్(జుక్కల్): దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే హన్మంత్ సింధే రైతులకు సూచించారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దకొడప్‌గల్, కాస్లాబాద్, తక్కడ్ పల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. తహసీల్దార్ దశరథ్, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ తిర్మల్ రెడ్డి పాల్గొన్నారు.

మల్లుపల్లిలో..

భిక్కనూరు: మల్లుపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విండో చైర్మన్ రాజగౌడ్ సోమవారం ప్రారంభించారు. నేతలు శంకర్, రాములు, రమేశ్ పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రామారెడ్డిలో క్రీడాకారులతో సర్పంచ్ సంజీవ్

రామారెడ్డి(ఎల్లారెడ్డి): వేసవి క్రీడా శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని రామారెడ్డి సర్పంచ్ సంజీవ్ పిలుపునిచ్చారు. సోమవారం రామారెడ్డి మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో వేసవి క్రీడా శిబిరాన్ని పీఈటీ లక్ష్మీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ.. క్రీడాకారులు నిష్ణాత్మలైన శిక్షకుల పర్యవేక్షణలో మరింత మెలకువలు నేర్చుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

భిక్కనూరు బాలుర ఉన్నత పాఠశాలలో..

భిక్కనూరు: ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు అన్నారు. సోమవారం భిక్కనూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్, యోగ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. హెచ్ఎం శ్రీనాథ్, ఫిజికల్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం హైస్కూల్లో.. శిక్షణ శిబిరం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): బొల్లారం హైస్కూల్‌లో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ శిబిరం నిర్వాహకులు పీఈటీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా యువజన, క్రీడల శాఖ సహకారంతో ఈ నెల 1 నుంచి 31 వరకు బొల్లారం హైస్కూల్‌లో వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుందన్నారు. 14ఏళ్ల లోపు చిన్నారులకు శిక్షణ ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

రైతన్నను వరుణుడు వదలడం లేదు. సోమవారం రాత్రి కూడా భారీ వర్షం కురవడంతో కొన్ని చోట్ల అరబెట్టుకున్న వడ్లు మళ్లీ తడిసిపోయాయి. సోమవారం ఉదయం దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించారు. పంట నష్టం వివరాలు నమోదు చేసుకున్నారు. నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పోచారంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనునాయక్



తాడ్కోల్‌లో.. జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి



దోమకొండలో .. అధికారులు, ప్రజాప్రతినిధులు



భవానిపేట కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



మాచారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణ, ఘన్‌పూర్ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ సూచించారు. సోమవారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ అనిల్, గ్రామస్తులు శ్రీనివాస్ చారి, సుదర్శన్ గౌడ్, ఎడపల్లి శ్రీనివాస్, దయాకర్ రావు, శ్రీధర్ రావు, రాజు పాల్గొన్నారు.

సమాచారం..

■ **నేడు ఎమ్మెల్యే జాజాల రాక**

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి మంగళవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ రానున్నట్లు సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నారన్నారు.

■ **15వ వార్డులో కంటి వెలుగు పరీక్షలు**

కామారెడ్డి అర్బన్: అశోక్‌నగర్ 15వ వార్డుకు సంబంధించి మంగళవారం ఉదయం సాందీపని డిగ్రీ కళాశాలలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహిస్తారని స్థానిక కౌన్సిలర్ సురౌజు వనిత తెలిపారు.

■ **సదాశివనగర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు విండో చైర్మన్ కమలాకర్ తెలిపారు.

సీఎం స్పందించకపోవడం బాధాకరం



బాన్సువాడలో ర్యాలీ నిర్వహిస్తున్న జేపీఎస్‌లు



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లు



ఎల్లారెడ్డిలో..

సాక్షి నెట్‌వర్క్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో పలుచోట్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్‌లు) సోమవారం ర్యాలీలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాల ముందు నిరసనలు చేపట్టి విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జేపీఎస్‌ల సంఘం నేతలు మాట్లాడుతూ.. ప్రొబేషన్ కాలం తర్వాత రెగ్యులర్ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కాలయాపన చేస్తూ మా భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని అన్నారు. తమకు న్యాయం జరిగే వరకు సమ్మె ఆగదని కరాఖండిగా చెప్పారు.

వ్యర్థాలను డంపింగ్‌యార్డులోనే వేయాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): చికెన్ సెంటర్ల నుంచి ఏర్పడే వ్యర్థాలను డంపింగ్‌యార్డులోనే వేయాలని స్థానిక ఎస్సై శంకర్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని చికెన్ సెంటర్ల యజమానులకు అవగాహన కల్పించారు. చికెన్ వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా వేయడంతో పాటు జనావాసాలకు దగ్గరలో వేయడంతో దుర్వాసన వస్తుందని గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మరోసారి రోడ్ల ప్రక్కన, జనావాసాల దగ్గర వేస్తే చికెన్ సెంటర్ల యజమానులపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. చికెన్ సెంటర్ యజమానులు పాల్గొన్నారు.

ఒకరి అదృశ్యం

కామారెడ్డి క్రైం: భార్య కాపురానికి రావడం లేదనే బెంగతో ఓ వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. వివరాలు.. శాబ్దిపూర్ రైట్ తండాకు చెందిన బాదావత్ ధన్‌సింగ్ ఆరేళ్ల క్రితం తల్లిని చంపిన కేసులో జైలుకు వెళ్లి మూడు నెలల క్రితమే వచ్చాడు. తనను కూడా చంపుతాడేమోనని భయపడిన అతని భార్య లావణ్య కొడుకుని వెంట తీసుకుని అప్పట్లోనే తల్లి గారి ఇంటికి వెళ్లి పోయింది. ఏప్రిల్ 16న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చాలా చోట్ల గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో తండ్రి పంతుల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లి ఎస్సై ప్రసాద్ తెలిపారు.

ఆధ్యాత్మికం



■ **దైవ కార్యాలు చేస్తే పుణ్యం లభిస్తుంది**

నిజాంసాగర్(జుక్కల్): దేవాలయాల నిర్మాణాలు, దైవ కార్యాలు చేసే వారితో పాటు కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి పుణ్యఫలం లభిస్తుందని తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజి అన్నారు. సోమవారం నర్వ గ్రామ హనుమాన్ ఆలయం వద్ద స్వామీజీ పాదుక పూజ, గంగమ్మ తల్లి విగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులనుద్దేశించి మాట్లాడారు.

■ **గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన**

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మిర్జాపూర్‌లో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురం లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు పెర్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

■ **బీరప్పదేవాలయ నిర్మాణానికి భూమిపూజ**



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎర్రాపహాడ్ శివారులో బీరప్ప దేవాలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆయన సతీమణి మంజుల, సర్పంచ్ నర్సారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కపిల్‌రెడ్డి, ఎంపీటీసీ జలందర్‌రెడ్డి, కుర్మ కులస్తులు పాల్గొన్నారు.

■ **పెద్దమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం**

కామారెడ్డి రూరల్: రాఘవాపూర్‌లో ఈ నెల 3 నుంచి పెద్దమ్మ దేవాలయ ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

■ **శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం ప్రారంభం**



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోలిలింగాల శివారులో మంజీరానది తీరాన నూతనంగా నిర్మించిన శివాలయంలో సోమవారం నుంచి 3 రోజుల పాటు స్వయంభు శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం గ్రామం నుంచి మంజీరా నది తీరం వరకు స్వామి వారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

దోమకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ల నియామకం

దోమకొండ: దోమకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు కాంట్రాక్ట్ డాక్టర్లను నూతనంగా నియమించారు. వీరిని సోమవారం జెడ్పీటీసీ తిరుమల గౌడ్, మాజీ ఎంపీటీసీ నల్లవు శ్రీనివాస్, ఆస్పత్రి డాక్టర్ సంగీత్ కుమార్ సన్మానించారు. డాక్టర్ పద్మావతి, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

అందుబాటులో టార్పాలిన్లు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి సింగిల్ విండో ఆధ్వర్యంలో టార్పాలిన్లు విక్రయించనున్నట్లు సీఈవో మోహన్‌రావు తెలిపారు. కావాల్సిన రైతులు రూ.1,450 చెల్లించి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

సరంపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ పరిధిలోని సరంపల్లిలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ప్రారంభించినట్లు కౌన్సిలర్ ఆకుల రూప తెలిపింది. గతంలో 15 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ ఉండగా దాని స్థానంలో 25 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ బిగించినట్లు పేర్కొన్నారు. పాల సంఘం అధ్యక్షుడు ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.

లింగాపూర్‌లో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు..

కామారెడ్డి రూరల్: లింగాపూర్‌లో ఓవర్ లోడ్ వల్ల వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి డీటీఆర్‌లు 15కేవీ నుంచి 25 కేవీలకు మార్పు చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్‌కు 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు ట్రాన్స్‌కో ఏఈకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

భిక్కనూరు: అంతంపల్లి గుడాడి రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లకొండ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కుంట దుశాంత్‌రెడ్డి, కోశాధికారిగా చిట్టెడి రామ్‌రెడ్డి, డైరెక్టర్లుగా వల్లకొండ మల్లారెడ్డి, కుంట రాంరెడ్డి, చిట్టెడి రాజిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం కమిటీలు..

కామారెడ్డి రూరల్: గీత పారిశ్రామిక సహకార సంఘం కామారెడ్డి మండల, పట్టణ కమిటీలను సోమవారం జిల్లా గౌరవాధ్యక్షుడు మోతే బాలరాజు గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గోపి గౌడ్, హరికృష్ణగౌడ్, వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా అబ్బగొని బాలకిషన్ గౌడ్, అధ్యక్షునిగా తాటిపాముల నర్సాగౌడ్, ఉపాధ్యక్షులుగా రావుల రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఎన్నికయ్యారు. అలాగే పట్టణ గౌరవ సలహాదారులుగా పోచ గౌడ్, సీసల నారాగౌడ్, అధ్యక్షుడిగా ఉప్పల్ వాయి గోపి గౌడ్, ఉపాధ్యక్షులుగా సేర్ల సాయ గౌడ్, కోలాల సిద్దా గౌడ్, రామగోని రాజేష్ గౌడ్, తదితరులు ఎన్నికయ్యారు. సర్పంచులు రవితేజ గౌడ్, సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

బోర్ బావి తవ్వకం పనులు ప్రారంభం

భిక్కనూరు: రామేశ్వర్‌పల్లిలో మాల పాచమ్మ ఆలయం వద్ద బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సహకారంతో సోమవారం బోర్ బావిని తవ్వించారు. బీజేపీ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నాగార్తి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్లూర్‌ఎల్లారెడ్డిలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అడ్లూర్‌ఎల్లారెడ్డిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే జాజాల సురేందర్ నిధులతో బోరు బావిని తవ్వించినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి తెలిపారు. సర్పంచ్ జానకి, నర్సింలు పాల్గొన్నారు.

హరితవనం సందర్శన

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ధర్మారెడ్డి శివారులో గల హరితవనాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో రఘు సందర్శించారు. మొక్కలను పరిశీలించారు. మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి–సదాశివనగర్‌ల మధ్య జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం మోటార్ సైకిల్‌పై వెళ్తున్న నిజామాబాద్‌కు చెందిన జొన్నల బాల్‌రాజు(45) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలయ్యాడు. రెడ్‌క్రాస్ అత్యవసర బృందం ప్రాథమిక చికిత్స జరిపించి నిజామాబాద్‌కు తరలించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసుధన్ (ACO) : 9951027699
ఎల్లారెడ్డి: డి.యస్.ఎన్. గౌడ్ : 9573130288
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899